## 62

# క్రీస్తుతో కూడ ఏలుతున్నారు!

## (20:4-6)

బైబిల్లోని మహా వివాదాస్పదమైన పుస్తకంలోని మహా వివాదాస్పదమైన అధ్యాయం యొక్క మహా వివాదాస్పదమైన భాగానికి మనం వచ్చి చేరుకున్నాం: ప్రకటన 20వ అధ్యాయపు 4నుండి 6 వచనాలు. 20:1–3లో, వెయ్యి సంవత్సరాలవరకు సాతాను బంధింపబడినట్టు మనం నేర్చుకున్నాం. ఇప్పుడు మనం యిలా చదువుతాము:

> అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులై యుండువారికి విమర్శ చేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారము చేయక, తమ నొసళ్లయందుగాని చేతులయందుగాని దాని ముద్రవేయించుకొననివారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడిన వారి ఆత్మలను చూచితిని. వారు బ్రదికినవారై, వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడ రాజ్యము చేసిరి. ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుకలేదు; ఇదియే మొదటి పునరుత్థానము. ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు (4–6 వచనాలు).

ఓ క్షణంసేపు, 1నుండి 6 వచనాలవరకు గల సమాచారాన్ని గూర్చి నీవు వినిన లేక చదివిన ఊహను మరచిపో – పరిశుద్ధాత్మచే గీయబడిన తారతమ్యం మీద దృష్టి నిలుపు: హతసాక్షులు వెయ్యి సంవత్సరాలు ఏలుబడి చేస్తూ ఉండగా సాతాను వెయ్యి సంవత్సరాలవరకు *బంధింపబడ్డాడు*. మన గత పాఠంలో, వెయ్యి సంవత్సరాలు అనేది సంపూర్ణమైన సంపూర్ణతకు సింబల్ అని అనుకున్నాం:[1] హతసాక్షులు సంపూర్తిగా ఏలుబడి చేస్తుండగా అపవాది సంపూర్ణంగా బంధింపబడ్డాడు. మరో మాటల్లో, *విజయం మొత్తం* ఒక ప్రక్కనుండగా, *పరిపూర్ణమైన ఓటమి* మరోవైపు ఉంది!

ఆది క్రైస్తవులకు ఈ దృక్పథం అవసరం. భూ సంబంధమైన దృష్టినుండి, అపవాది జయిస్తున్నాడు క్రైస్తవ్యం నాశనమైపోతుంది అన్నట్టుంది. ప్రకటన 20:1–6 నమ్మకమైన క్రైస్తవులకు యిలా కేకవేస్తుంది, "అది కేవలం భ్రమ! ఇది నిజం: మీరు జయిస్తున్నారు! మీ ప్రాణాలు పోగొట్టుకొనడాన్ని గూర్చి చింతపడకండి, ఎందుకంటె తమ విశ్వాసము నిమిత్తము హతసాక్షులైనవారు నిజంగా చావలేదు. వారు సజీవులే, వారు యేసుతో కూడ ఏలుతున్నారు!"

ప్రకటన 20:4–6 మీద వింతైన సిద్ధాంతాలెన్నో పుట్టుకొని పొర్లి వచ్చాయి. వాటిలో

కొన్నింటిని పరిశీలించకుండ ఉండే గత్యంతరం లేదు. ఏదియేలాగున్నా, ఈ వచనాల యొక్క సరళమైన భావననుండి దృష్టి తొలిగించుకోవద్దని నా ప్రార్థన. నీవు నమ్మకంగా నిలిచియున్నట్టయితే, *సాతాను ఓడిపోతాడు నీవు గెలుస్తావు!*

## కలవరపరచే వెయ్యి - సంవత్సరాల అభిప్రాయాలు

"మిల్లేనియం" అనే మాట నీవు వినియుండవచ్చు. "మిల్లేనియం" అనేది "వెయ్యికి" లాటిన్ పదమైన *mille*నుండి వచ్చింది. "మిల్లేనియం" అంటే "వెయ్యి సంవత్సరాలు."[2] బైబిల్లో "వెయ్యి సంవత్సరాలను" గూర్చి మాట్లాడే కొద్ది స్థలాల్లో ప్రకటన 20 ఒకటి;[3] వెయ్యి సంవత్సరాలు రాజ్య పాలన గూర్చి మాట్లాడింది యిది ఒక్కటే.

ప్రకటనలో కన్పించే సింబాలిక్ సంఖ్యలన్నిటిలో, "వెయ్యి సంవత్సరాలను" అక్షరార్థంగా చేయడానికి మనుష్యులు ఎందుకు పూనుకున్నారో, నాకు తెలియదు. "వెయ్యి సంవత్సరాలనే" అక్షరార్థమైన వారి భావం చుట్టు వారి దైవతత్వ శాస్త్రం యొక్క చిక్కైన విధానాన్ని ఎందుకు కట్టారో నేను చెప్పలేను. ఏదియేలాగున్నా, అది జరిగింది – ఇప్పుడు మనం దాన్ని డీల్ చేయాలి.

"వెయ్యేండ్ల అభిప్రాయాలకు" సంబంధించి వ్రాసినవారిలో ప్రతి ఒక్కరిని ఈ మూడు వర్గాలలో సాధారణంగా ఏదో ఒకదానిలోనికి విభజించవచ్చు:

### పోస్టుమిల్లేనియలిజం

పోస్టుమిల్లేనియలిజం గత సంవత్సరాలలో ఖ్యాతిగాంచిన విధానంగా ఉండేది. ఇప్పుడు దాదాపు అది వాడకంలో లేనట్టే. అయితే పాత కామెంటరీల రీప్రింట్‌లో వాటిని నీవు ఎదుర్కోవచ్చు.

"Post" అంటే "తరువాత" అని అర్థం. "పోస్టుమిల్లేనియలిజం" అంటే "వెయ్యి సంవత్సరాల తరువాత" అని అర్థం. ఇక్కడ సూచించబడే పాయింటు రెండవ రాకడ: "వెయ్యి సంవత్సరాలు" గడిచిన పిమ్మట క్రీస్తు వస్తాడని ప్రిమిల్లేనియలిస్టులు నమ్ముతారు. "మిల్లేనియం" అంటే అక్షరార్థమైన వెయ్యి సంవత్సరాలని వీరిలో అనేకులు భావించరు గాని, ఇది సువార్తకు "సువర్ణ యుగమని," యిందులో సువార్త విజయభేరి మ్రోగిస్తూ, భూగోళ వ్యాప్తంగా శాంతి సమాధానాలు ఐశ్వర్యంతో ఉంటుందని వీరి విశ్వాసం. రెండు ప్రపంచ యుద్ధాలు, 20వ శతాబ్దంలోని యితర సమస్యలు ఈలాటి చాతుర్యం లేని భావంపై నమ్మకం అంతమయ్యింది.

### ప్రిమిల్లేనియలిజం

"ప్రి" [pre] "ముందు" అనే అర్థం. గనుక "ప్రిమిల్లేనియలిజం" అంటే అక్షరార్థంగా "వెయ్యి సంవత్సరాలకు ముందు" అని అర్థం. మరల సూచించే పాయింటు రెండవ రాకడ: "వెయ్యేండ్లకు" ముందు క్రీస్తు వచ్చునని ప్రిమిల్లేనియలిస్టులు నమ్ముతారు – మరియు వీరు "వెయ్యి సంవత్సరాలను" అక్షరార్థంగా 365 దినాల సంవత్సరాలుగా వాటిని నమ్ముతారు. అక్షరార్థమైన ఇశ్రాయేలు దేశంలో, అక్షరార్థమైన యెరూషలేమునందు,

అక్షరార్థమైన సింహాసనంపైనుండి, అక్షరార్థమైన వెయ్యి సంవత్సరాలు ఏలుబడి చేయడానికి క్రీస్తు తిరిగి వస్తారని వారు ఉపదేశిస్తారు.[4]

**ఎమిల్లేనియలిజం**

"A" అని ఒకదానికి ముందు చేర్చబడిన అక్షరానికి "లేదు" అని లేక "కాదు" అని అర్థం. ఈ విధంగా, "ఎమిల్లేనియలిజం" అంటే "వెయ్యి సంవత్సరాలు లేవు" అని అర్థం. ఇది పదాన్ని తప్పుగా వాడడమౌతుంది. ఎందుకంటె "ఎమిల్లేనియలిస్టులు" ప్రకటనలోని "వెయ్యి సంవత్సరాలను" నమ్ముతారు; గ్రంథంలోని యితర సంఖ్యలవలెనే "వెయ్యి సంవత్సరాలు" అలంకారమని నమ్ముతారు. కాని, "వెయ్యి సంవత్సరాలను" సింబాలిక్‌గా తీసికొన్నవారికి యిది ప్రామాణిక దైవతత్వ శాస్త్ర పదమైయుంది. ఈ పదాన్ని నాకు నేను ఉపయోగించుకొనకపోయినను, దైవతత్వ శాస్త్రవేత్తలు నన్ను "ఎమిల్లేనియలిస్టు" అని అంటారు.

ఈ మూడు "వెయ్యేండ్ల అభిప్రాయాలలో," జనసమూహాలను నడిపించిన అపరిమితమైన బహు వింతైనది ప్రిమిల్లేనియలిజం. ప్రకటన గ్రంథానికి తెలివిగల అర్థ సహితమైన విధానాలకొరకు మనం కృషి చేస్తుంటే, ఎడతెగక మనం ఎదుర్కొనేది ప్రిమిల్లేనియలిజమే. గనుక, ప్రిమిల్లేనియలిజాన్ని మనం బహు సన్నిహితంగా పరీక్షించ వలసియుంటుంది.

## తప్పుదారికి నడిపించే వెయ్యి - సంవత్సరాల దోషం

ప్రభువైన యేసు యొక్క రెండవ రాకడకు ఏదో ఒక విధంగా సంబంధం కలిగియున్నందున, ప్రకటన 20లోని "వెయ్యి సంవత్సరాలు" (కొద్దో లేక గొప్పో) అక్షరార్థంగా తీసికొనవలెననే భావన ఆయా వ్యక్తులు సంవత్సరాలుగా బహిరంగంగా ఆదరిస్తూ వచ్చారు.[5] ఏదియెలాగున్నా, నేడు ఉన్నట్టి డిస్‌పెన్‌సేషనల్[6] ప్రిమిల్లేనియలిజం కొంచెం నూతనమైయ్యింది. Plymouth Brethrenకు సంబంధించిన Nelson Darby అనే అతనిచేత ఆరంభింపబడి Scofield బైబిలుచే వ్యాప్తి చెందింపబడి Hal Lindsey అనే అతని రచనలచే 1970లో ప్రఖ్యాతి చేయబడింది.[7]

ప్రకటనకు ఈ మార్గంలో ఉండే కొన్ని లోపాలు ముందుగానే చర్చించబడ్డాయి, అందులో మొదటి శతాబ్దంలోని హింసింపబడుతున్న క్రైస్తవులకు ఆదరణలేమి, మన ప్రభువు తన స్వరక్తంతో కొన్న సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం అనేవి చేర్చబడ్డాయి.[8] ఈ పాఠంలో, వారి దైవతత్వ శాస్త్రమునకు కేంద్ర భాగంగా భావించే ప్రకటన 20కి సంబంధించి వారి విశ్వాసంలోని బలహీనతల మీద దృష్టిని నిలుపుదాం.

(1) ప్రకటన 20లోని అపొకలిప్టిక్ భాష యొక్క కదులుతున్న పునాదుల మీద ప్రిమిల్లేనియలిజం యొక్క ప్రధాన సిద్ధాంతాలు కట్టబడ్డాయి. గుర్తింపదగినంతగా, భూమిమీద అక్షరార్థమైన వెయ్యి సంవత్సరాల పాలన అనే ఐడియా విషయంలో యిది సత్యం. G. B. Caird యిలా రాశాడు,

> మనం క్రొత్త నిబంధనకు త్రిప్పబడినప్పుడు, యోహానులో తప్ప మరి యే రచయితలోను వెయ్యి - సంవత్సరములయందలి విశ్వాసాన్ని మనం జాడకట్టలేం. తన శత్రువులందరు తనకు లోపరచబడువరకు క్రీస్తు పరిపాలన కొనసాగుతుందని పౌలు నిజంగా మాట్లాడాడు, అయితే ఈ పాలన దేవుని కుడిపార్శ్వమునకు ఆయన హెచ్చింపబడిన దానితో ఆరంభమయ్యేది (1 కొరింథీయులకు xv. 24-28; మత్తయి xiii. 41తో పోల్చు).[9]

ప్రకటన 20వ అధ్యాయం యొక్క అత్యాశగల భాషమీద యితర సిద్ధాంతాలు కూడ ఆధారపడ్డాయి, పెక్కు భాగములు గల శరీర పునరుత్థానము అనేలాటి భావాలు.

ఈ అధ్యాయానికి అక్షరార్థమైన సంధింపుకు సంబంధించి, Ray Summers యిలా అన్నాడు,

> ప్రకటన 20లో 4, 5, 6 వచనాలను విడిచిపెట్టినట్టయితే, భూమిమీద క్రీస్తు యొక్క అక్షరార్థమైన వెయ్యి సంవత్సరాల పాలన అనే మాట ఎవడును కలిగియుండేవాడు కాదు. భూ సంబంధమైన రాజుగా యెరూషలేములో వెయ్యి సంవత్సరాల పాలనకు ఈ లోక సంబంధమైన సింహాసనం మీద ప్రారంభోత్సవం వచ్చియుండేది కాదు. అయినప్పటికి, ఎస్కటాలజీ, థియోలజీ, మరియు ఫిలాసఫీ యొక్క చరిత్ర అనే సంపూర్ణ విధాలన్నీ, బహుగా సింబాలిక్‌గానున్న అనిశ్చయమైన ఈ ఆధారముపై నిర్మించబడినవై యున్నాయి.[10]

(2) ప్రిమిల్లేనియలిజం యొక్క సిద్ధాంతాలలో ఎక్కువ ప్రకటన 20లో కన్పించవు; అవన్నీ దానిలోనికి ప్రక్షిప్తం చేయబడ్డాయి. ఈ అధ్యాయము వెయ్యి సంవత్సరాల ఏలుబడిని గూర్చి చెప్పనుద్దేశింపబడిందని ఊహించినా, ఈ ఏలుబడిని గూర్చిన సంబంధిత వివరాలు (ప్రిమిల్లేనియలిస్టులచే బహిరంగంగా చెప్పినట్టు) ప్రధానంగా లేవు.

ఉదాహరణకు, క్రీస్తు భూమిమీద ఏలుబడి చేస్తాడనే ప్రస్తావనయే లేదు. ఆ లేఖన భాగాన్ని జాగ్రత్తగా చదువు. ఇది నిజమని నీవు తెలిసికొంటావ్. ప్రకటన 20 యొక్క వెయ్యేండ్ల పాలనను గూర్చి, "అది ఎక్కడ జరుగుతుంది?" అని William Hendriksen అడుగుతూ, అతడిలా బదులిచ్చాడు:

> (ఎ) "అంతట సింహాసనమును చూచితిని; వాటిమీద ఆసీనులైయుండువారికి" అని మనం చదువుతామే, సింహాసనాలు ఎక్కడ ఉన్నాయి. ఇప్పుడు, ప్రకటన గ్రంథమంతటి ప్రకారం క్రీస్తు సింహాసనము మరియు ఆయన ప్రజలవి కూడ ఎప్పుడును పరలోకంలో ఉన్నాయి: ...[11]
>
> (బి) దేహంలేని హతసాక్షుల ఆత్మలు ఎక్కడున్నట్టు మనం చదువుతాం: "యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును ... శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని." యోహాను చూచింది ఆత్మలను, శరీరాలను కాదు. శరీరములు లేని ఆత్మలను గూర్చి అతడు ఆలోచిస్తున్నాడు, ఎందుకంటె, "శిరచ్ఛేదనము చేయబడినవారి ..." అని మనం చదువుతాం ... శరీరానికిని ఆత్మకును మధ్యగల వ్యత్యాసము సహితం నొక్కి చెప్పబడింది: "శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను. ..."
>
> (సి) యేసు ఎక్కడ ఉంటారు, ఎందుకంటే, "వారు బ్రదికినవారై క్రీస్తుతో కూడ రాజ్యము చేసిరి ..." అని మనం చదువుతాం. ఇందును బట్టి ప్రశ్న ఏమంటే:

అపొకలిప్టిక్స్ ప్రకారం, హెచ్చరింపబడిన మధ్యవర్తి విశ్వాన్ని ఎక్కడనుండి ఏలుబడి చేస్తారు? యేసు ఎక్కడ నివసిస్తారు? తేటగా, పరలోకంలో! సింహాసనాసీనుడగువాని చేతిలోనుండి పుస్తకపు చుట్టను తీసికొన్నట్టు గొఱ్ఱెపిల్ల వర్ణింపబడింది పరలోకంలోనే, ప్రకటన 5. క్రీస్తు "దేవుని యొద్దకును ఆయన సింహాసనమునొద్దకును కొనిపోబడెనని" ప్రకటన 12 తేటగా తెలియజేస్తుంది. ..."[12]

ప్రకటన 20నుండి తప్పిపోయే ప్రిమిల్లేనియల్ సిద్ధాంతాల జాబితా దాదాపు అంతం లేనిదే: రెండవ రాకడ గాని, ఏదో పిలువబడే "మహా ఆనందం" గాని, దావీదు సింహాసనం గాని, యెరూషలేము పట్టణం గాని, లేక శరీర సంబంధులగు యూదులుగాని అందులో ప్రస్తావించబడనే లేదు.

మరి విశేషంగా, క్రీస్తు యొక్క ఏలుబడి కాలాన్ని గూర్చి ప్రకటన 20 సూచించదు. "వెయ్యి సంవత్సరాలు" అక్షరార్థంగా తీసికొన్నా, హతసాక్షులు "ఆయనతో వెయ్యి సంవత్సరములు రాజ్యము చేసినట్టు" మాత్రమే లేఖనం చెప్పింది. (పాత నిబంధనలోని రాజుల్లో కొందరు కొంత కాలం తమ తండ్రులతోపాటు ఏలారు; వారి తండ్రులు ఎంత కాలం ఏలారో ఆ సందర్భంలోని ప్రతిపాదనలు చెప్పవు.[13])

James Efird యిలా అన్నాడు, "ఈ సందర్భంలో ఆలాటి భావాలను కనుగొనే ఒకే మార్గము వాటిని దిగుమతి చేసికొనడమే – లేఖనం అసలుకు ఏమి చెప్పిందో, భావించిందో తెలిసికొనడానికి ప్రయత్నించే ఎవనికైనా అది ఎన్నిక చేసికొనేది కాదు."[14]

(3) ప్రకటన 20లో అలంకార భాషను ఆధారం చేసికొన్న ప్రిమిల్లేనియల్ సిద్ధాంతాలు తక్కిన స్థలాల్లో ఉన్న తేటైన లేఖన భాగాలను ఎదిరిస్తాయి:[15]

ఎప్పుడో భవిష్యత్తులో గాని క్రీస్తు పాలన ఆరంభం కాదని ప్రకటన 20 ఉపదేశిస్తున్నట్టు ప్రిమిల్లేనియలిస్టులు చెప్పుతుంటారు, కాని తన తండ్రియొద్దకు ఆరోహణమైనప్పుడు క్రీస్తు ప్రభువు పాలన ప్రారంభమైనట్టు వేరే చోట లేఖనాలు తెలుపుతున్నాయి. క్రీస్తు దావీదు సింహాసనం మీద కూర్చున్నట్టు అనేక లేఖనాలు తెలుపుతున్నాయి. వాటిలో ఒకటి అపొస్తలుల కార్యములు 2లో పేతురు ప్రసంగం. రాజైన దావీదును గూర్చి అపొస్తలుడు యిలా అన్నాడు,

అతడు ప్రవక్తయైయుండెను గనుక – అతని గర్భఫలములోనుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి. క్రీస్తు పాతాళములో విడువ బడలేదనియు, ఆయన శరీరము కుళ్లిపోలేదనియు దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను. ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులము. కాగా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించి యున్నాడు. దావీదు పరలోకమునకు ఎక్కిపోలేదు; అయితే అతడిట్లనెను – "నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద పాదపీఠముగా ఉంచువరకు 'నీవు నా కుడిపార్శ్వమున కూర్చుండుమని **ప్రభువు** నా ప్రభువుతో చెప్పెను.' " మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను (అపొస్తలుల కార్యములు 2:30–36).

"అతని [దావీదు యొక్క] గర్భఫలములోనుండి అతని [దావీదు యొక్క] సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును" అనే వాగ్దానం క్రీస్తు పునరుత్థానము ఆయన పరలోకమునకు ఆరోహణమవ్వడంలో నెరవేర్చబడిందన్న సంగతి గమనించు. యేసు "దేవుని కుడిపార్శ్వమునకు" హెచ్చించబడి తన శత్రువులు తన పాదముల క్రింద పాదపీఠముగా చేయబడువరకు పరలోకములో దేవునితో ఆయన రాజ్య పాలన చేస్తారు.

1 కొరింథీయులకు 15లో, పౌలు క్రీస్తు ఏలుబడి అనే అంశంమీద కేంద్రీకరించి పలికాడు:

> ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినప్పుడు ఆయనవారు బ్రదికింపబడుదురు. అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును. ఎందుకనగా తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్య పరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము. దేవుడు సమస్తమును క్రీస్తు పాదముల క్రింద లోబరచియుండెను. సమస్తమును లోబరచబడి యున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోబరచినవాడు తప్ప సమస్తమును లోబరచబడియున్నదను సంగతి విశదమే. మరియు సమస్తమును ఆయనకు లోబరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోబరచిన దేవునికి తానే లోబడును (1 కొరింథీయులకు 15:22–28).

దేవుడు యిప్పటికే "సమస్తమును క్రీస్తుకు లోబరచియుంచాడు." ప్రస్తుత కాలంలో క్రీస్తు పరలోకమునుండి ఏలుబడి చేస్తున్నారు. "పరిపాలన చేయు" అని 25వ వచనంలో తర్జుమా చేయబడిన గ్రీకు పదం present infinitiveలో ఉంది.[16] కొనసాగించు కార్యాన్ని వర్తమాన కాలం సూచిస్తుంది. "తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపాలన చేయుచుండవలెను" అని 25వ వచనం తర్జుమా చేయవచ్చు. కడపట నశింపజేయబడు శత్రువు మరణము అని 26వ వచనం అంటుంది.

క్రీస్తు ప్రస్తుతం రాజ్య పరిపాలన చేస్తున్నట్టు ప్రకటన గ్రంథం కూడ తేటపరుస్తుంది. ఇప్పటికే ఆయన రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నారు (17:14; 19:16)![17]

క్రీస్తు యొక్క రాజ్య పాలనతో ఆయన రాజ్యము తప్పించుకోలేకుండ ముడివేయ బడింది. రూల్ ప్రకారం, ఎప్పుడో భవిష్యత్తు దినంవరకు క్రీస్తు తన రాజ్యం మీద పరిపాలన చేయడని ప్రిమిల్లేనియలిస్టులు ఉపదేశిస్తారు. ఏదియెలాగున్నా, తన రాజ్యం మీద క్రీస్తు ప్రస్తుతం ఏలుబడి చేస్తునే యున్నారని[18] – యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానము, ఆరోహణముల తరువాత తొలి పెంతెకొస్తు దినమున ఆయన రాజ్యం ప్రారంభమయ్యిందని బైబిలులోని తేటైన లేఖన భాగాలు బోధిస్తున్నాయి.

బాప్తిస్మమిచ్చు యోహానును, ప్రభువైన యేసును ఆ రాజ్యము "సమీపమైయున్నట్టు" ప్రకటించారు (మత్తయి 3:2; 4:17). తన శిష్యుల జీవిత కాలంలోనే "దేవుని రాజ్యము

బలముతో వచ్చుట చూతురని" తన భూ పరిచర్య కాలంలో యేసు తన శిష్యులకు తెలియజేశారు (మార్కు 9:1). తన ఆరోహణానికి కొంచెం ముందుగా, పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు వారు శక్తిపొందుతారని ఆయన వారికి తెలియజేశారు (అపొస్తలుల కార్యములు 1:6–8). పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మ వచ్చాడు (అపొస్తలుల కార్యములు 2:1–4), ఆ దినాన రాజ్యం "బలముతో" రావడం జరిగింది.[19] దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడిన క్రీస్తు తన పరిపాలనను ప్రారంభించినట్టు పేతురు ప్రకటించాడు.

"అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులుగా" దేవుడు కొలస్సయులను చేసినట్టు పౌలు తెలిపాడు (కొలొస్సయులకు 1:13). తన పాఠకులకు హెబ్రీ రచయిత యిలా చెప్పాడు, "అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందము" (హెబ్రీయులకు 12:28ఎ).[20] మరల, రాజ్యము యిప్పటికే ఉనికిలోనున్నట్టు ప్రకటన గ్రంథము ఉపదేశిస్తుంది. మొదటి అధ్యాయంలోనే యేసు "మనలను ఒక రాజ్యముగా చేసినట్టు" యోహాను వ్రాశాడు (6 వ.). అదే అధ్యాయంలో యోహాను తన పాఠకులతో పాటు, "యేసునుబట్టి కలుగు శ్రమలలోను రాజ్యములోను సహనములోను" "పాలివాడైయున్నట్టు" చెప్పుకున్నాడు (9 వ.). శ్రమ, సహనము వేల సంవత్సరాలు భవిష్యత్తులో ఏలాగు లేవో; ఆలాగే రాజ్యము కూడ భవిష్యత్తులో లేదు.[21]

ప్రకటన 20 మీద ఆధారపడిన మరొక ప్రిమిల్లేనియల్ సిద్ధాంతం పెక్కు భాగములు గల శరీరపు పునరుత్థానం: "వెయ్యి సంవత్సరాలకు" ముందు మంచివారి శరీర పునరుత్థానము "వెయ్యేండ్ల" అంతములో దుష్టుల శరీర పునరుత్థానము అనే ఐడియా.[22] ఈ పాఠంలో తరువాత "మొదటి పునరుత్థానము" అనే ప్రయోగాన్ని మనం చర్చిస్తాం (5, 6 వచనాలు); కాని ప్రస్తుతానికి, శరీర పునరుత్థానం ఒక్కటేనన్న విషయాన్ని గుర్తించుదాం: "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవపు పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" అని యేసు అన్నారు (యోహాను 5:28, 29). "నీతిమంతులకును అనీతిమంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని" పౌలు తెలియజేశాడు (అపొస్తలుల కార్యములు 24:15బి).

నీతిమంతులకు, దుష్టులకు ఒకే సాధారణమైన పునరుత్థానముంటుందని అటు ప్రభువు యొక్కయు, యిటు పౌలు యొక్కయు ప్రతిపాదనలు ఉపదేశిస్తున్నాయి.[23] నీతిమంతులు పునరుత్థానమైన వెయ్యి సంవత్సరాల తరువాత దుష్టుల శరీర పునరుత్థానం కలుగుతుందనడానికి వారు సమ్మతించరు – అనుమతించరు. "గోధుమల మధ్య గురుగులు అనే క్రీస్తువారి ఉపమానంలోని నిజాయితీని మనం తీవ్రంగా పరిగణించాలి (మత్తయి 13:24–30, 36–43), ఏమంటే, కోత కాలంవరకు, అంటే లోకాంతంవరకు, మంచి చెడ్డలు ఒకదాని ప్రక్క ఒకటి ఎదగాలి."[24]

అలంకార భాష మీద ఆధారపడి తేటైన లేఖన భాగాలమీదనున్న ఉపదేశాన్ని ఖండించేలా మన మధ్య సిద్ధాంతాలు వెలసినప్పుడు, దేన్ని మనం సఖ్యంగా అంగీకరించాలి? Daniel Russell ఈ ప్రశ్నను ఆలోచిస్తున్నాడు:

అధికారంగా నీవు దేన్ని తీసికొంటావు, సువార్తలు, పత్రికల యొక్క మత్తులేని ప్రతిపాదనలనా లేక అధికంగా సింబాలిక్ భాషయైన ప్రకటననా? సివిల్ వార్‌కు (అంతర్గత యుద్ధానికి) సంబంధించిన వాస్తవాలను క్రమంగా అమర్చే McMaster లేక Rhodes వంటి నమ్మదగిన చరిత్ర కారులున్నారనుకో. ఆ తరువాత *John Brown's Body* అనే పేరు క్రింద సివిల్ వార్ చరిత్రను వ్రాసిన Stephen Vincent Benét ఉన్నాడనుకో. అధికార ప్రమాణంగా నీవు దేన్ని తీసికొంటావు? వర్ణనతో ఏకీభవింపజేయడానికి McMaster and Rhodesల వర్ణనను తప్పు తెలియకుండ సరికడతావా? తీర్పు చేయగల నీ సామర్థ్యమంతటిని నీవు పోగొట్టుకుంటేనే తప్ప అలా జరుగదు. తప్పు తెలియకుండ సరికట్టడానికే నీవు పూనుకుంటే, అది మరొక మార్గం గుండా నీవు చేస్తావు.[25]

అంటే, అలంకార లేఖన భాగాల యొక్క మనుష్యుల వ్యాఖ్యానాలకు అనుకూలంగా స్పష్టంగా ఉన్న లేఖన భాగాలను మల్చడానికి బదులు, స్పష్టంగా ఉన్న లేఖన భాగాలకు అనుకూలంగా అలంకారపు లేఖన భాగాలను వ్యాఖ్యానించాలి.

ప్రభువైన యేసు దినాల్లోని యూదులవలె,[26] ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములతో కొందరు ప్రిమిల్లేనియలిస్టులు తృప్తి చెందకయున్నారు. మహిమాయుక్తమైన పరలోకపు నిరీక్షణ సరిపోదు; వారికి క్రొత్త బలమునిచ్చు భూమి కావాలి. క్రీస్తు యొక్క సిలువ ఆయన మకుటం అంత ఉల్లాసం కలిగించదు. భూమిమీద సమాధానము హృదయమందలి శాంతి (సమాధానం)కి ముందుగా నడుస్తుంది; వ్యాధి నిర్మూలనం చేయబడేదాని ప్రక్కన పాపక్షమాపణ వాగ్దానం వెలవెలపోతుంది. Burton Coffman యిలా రాశాడు,

... భూమిమీద స్వర్గం అనే కలలపై "వ్రేలాడుతున్న" వారి విషయం మాకు ఎంతో సానుభూతిగా ఉంది. నమ్మశక్యము కానంత రమ్యమైన "స్వర్ణ యుగంలో" అంతా శాంతి సమాధానాలు ఉంటుందట; కాని అలా మోసగించబడిన జనులు విని సహించ గలిగితే క్రొత్త నిబంధనలో ఆలాటి వాగ్దానాలు ఏమీ లేవు. "అనేక శ్రమలను" అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశించవలెను (అపొస్తలుల కార్యములు 14:22); "ఆయనతో కూడ మనం శ్రమపడాలి" (రోమా 8:17); "సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింస పొందుదురు" (2 తిమోతి 3:12); క్రీస్తును వెంబడించువారందరు "అనుదినము తమ సిలువను ఎత్తికొనవలెను" (లూకా 9:23).[27]

సమస్యలేని లోకాన్ని క్రొత్త నిబంధన మనకు వాగ్దానం చేయలేదు. అయితే, క్రీస్తునందు "పరలోక విషయములో *ఆత్మ సంబంధమైన* ప్రతి ఆశీర్వాదమును" మనకు అనుగ్రహించినట్టు అది బోధిస్తుంది (ఎఫెసీయులకు 1:3). హింసింపబడుతున్న క్రైస్తవులను నిలబెట్టింది, క్రీస్తు భూమిలోనికి తిరిగి వస్తారనే ఏదో యొక సిద్ధాంతం కాదు, "క్రీస్తుతో ఉండడానికి" వెడలిపోతామనే నిరీక్షణ మాత్రమే. "అది నాకు మరి మేలు" అని పౌలు అన్నాడు (ఫిలిప్పీయులకు 1:23). ఆమేన్! మనుష్యులచే ఊహించబడిన భౌతికమైన మేళ్లకంటెను దేవుని ఆత్మ సంబంధమైన వాగ్దానాలు *అనంతంగా శ్రేష్ఠమైనవి!*

## ఉద్రేకింపజేయు వెయ్యి - సంవత్సరాల సత్యం! (20:4-6)

మానవ సిద్ధాంతాలను గురించి యింతవరకు చాలు. 4నుండి 6 వచనాలవరకు

నిజంగా ఏమి చెప్పబడిందో పరిశీలించుదాం. దీనికి పాత నిబంధన పూర్వ చరిత్ర దానియేలు 7వ అధ్యాయమని సాధారణమైన అంగీకారముంది (ప్రత్యేకించి 9, 22, మరియు 27 వచనాలు). యోహానుకు ఎల్లప్పుడు (దైవప్రేరేపణ ద్వారా) తన ఏకైకమైన దృక్పథం ఉంటుంది.

మన పరిశీలన వచనం 4 మధ్యనుండి ఆరంభమౌతుంది. యోహాను యిలా అంటున్నాడు, "మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక, తమ నొసళ్లయందు గాని చేతులయందు గాని దాని ముద్రవేయించుకొననివారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము[28] నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని."[29]

ఇంతకు ముందే నొక్కి చెప్పినట్లు, యోహాను దేహాలను కాదు, కాని ఆత్మలను చూచాడు.[30] "వధింపబడినవారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని" అని అపొస్తలుడు చెప్పిన 6వ అధ్యాయం మనమిక్కడ గుర్తు చేయబడియున్నాం (6:9). 6వ అధ్యాయంలోని వారివలె, రక్షింపబడిన వీరు సహితము తమ విశ్వాసాన్ని బట్టి వధింపబడినవారై యున్నారు.[31] ప్రకటన వ్రాయబడే కాలంలో గొడ్డలితోగాని, కత్తితోగాని "తల నరకడం" మరణ దండన విధించే రోము పద్ధతియైయుంది. శిరచ్ఛేదనం చేయబడినవారని వీరు అందుకే చెప్పబడియుండవచ్చు. ఏదియెలాగున్నా, కైసరును ఆరాధించనందుకు, సిలువవేయ బడినవారు రంగ స్థలాల్లో అడవి జంతువులచే చీల్చబడినవారు, మరోవిధంగా వధింపబడిన వారు వీరితో తప్పక చేరినవారైయుండాలి.

20:4లో ప్రస్తావించబడినవారు ఒక గుంపా లేక రెండా అనే ప్రశ్న ఒకటుంది. యోహాను చూచింది ఒక్కటే – హతసాక్షులు – "మరియు క్రూరమృగమునకైనను" అంటూ ప్రారంభమైనది వారినే కేవలం వర్ణిస్తుందని కొందరు తలంచుతారు. ఆది భాషలోని[32] పద ప్రయోగం రెండు గుంపులను సూచిస్తున్నట్టు మరి కొందరు వాదిస్తారు. ఇది అప్రాముఖ్యమైన ప్రశ్న. నేనైతే రెండు గుంపులను యోహాను చూచాడనేదాన్ని యిష్టపడతా: హతసాక్షులు, ప్లస్ రోమా ప్రభుత్వం యొక్క ఒత్తిడికి తట్టుకొని లోబడనివారు. హింసపెట్టబడియు నమ్మకంగా నిలిచినవారికంటె హతసాక్షులను ప్రకటన అధికంగా హెచ్చించదు.[33]

William Barclay యిలా వ్రాశాడు, "ప్రాచీన సంఘములో హింసింపబడే దినాల్లో రెండు పదాలు ఉపయోగించబడ్డాయి. నిజంగానే తమ విశ్వాసము నిమిత్తము చనిపోయిన హతసాక్షులు; క్రీస్తుకు తమ నమ్మకత్వాన్ని కనుపరచడంలో మరణానికి తక్కువగా సమస్త బాధలు అనుభవించి ఒప్పుకున్నవారు."[34] ఈ ఒప్పుకున్నవారిని Henry B. Swete యిలా గుర్తించాడు: "నిజంగా వారు హతసాక్షులు కాకపోయినా, శ్రమ, నింద, చెరసాల బంధించుట, సామగ్రి పోగొట్టుకొనడం, వారి గృహములు బలత్కారంగా విడగొట్టబడడం మరియు వ్యక్తిగత బంధాలు తెంపివేయబడడంలాంటివి క్రీస్తు కొరకు యిష్టపూర్వకంగా అనుభవించినవారు."[35] మరణం కలిగించింది గొడ్డలియో లేక గుండెపోటో, ప్రతి ఒక్కరు ప్రభువుకు నమ్మకస్థులై చనిపోయినవారనేది లేఖనం యొక్క భావమైయుంది.

ఈ లేఖనంనుండి ప్రతి క్రైస్తవునికి సాధారణమైన వర్తింపు చేయనగును అని మనం

చూడబోతాం, కాని నొక్కి చెప్పబడింది మాత్రం తమ విశ్వాసం నిమిత్తం శ్రమ పొందినవారు, ప్రత్యేకించి హతసాక్షులను గూర్చి.

**ఏలుబడిని గూర్చి పునర్నిర్ధారించుట**

ఆది క్రైస్తవులకు మండుతున్న ప్రశ్నేమంటే, "మరణంవరకు నమ్మకంగా ఉన్నవారికి ఏమి సంభవించింది?" వారు మృతినొంది మరువబడ్డారా, లేక త్యాగము అర్థమయ్యిందేనా? వీటికి యోహాను జవాబు యిది: "అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులై యుండువారికి విమర్శ చేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక, తమ నొసళ్లయందు గాని చేతులయందు గాని దాని ముద్రవేయించుకొననివారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును … శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని. వారు బ్రదికినవారై, వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడ రాజ్యము చేసిరి" (4 వ.).

(దీనివెంటవచ్చేవాటితో కూడ) ప్రతి నమ్మకమైన క్రైస్తవునికి వేరే చోట వర్తింపనివి ఈ వచనంలో ఏ వాగ్దానాలు కన్పించవు. ఉదాహరణకు, ప్రకటన 3లో, ప్రభువైన యేసు ఈ వాగ్దానాన్ని జయించు ప్రతివానికి అనుగ్రహించారు: "నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను" (21 వ.). మరల, ప్రకటన 5:10లో ప్రాథమికంగా 20:4, 6లో వంటి పదజాలమే వాడబడింది: "[క్రీస్తు రక్తముచే రక్షింపబడినవారినందరిని] మా దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి గనుక వారు భూలోకమందు ఏలుదురు" (1:6 కూడ చూడు).

5:10ని మనం చదివినప్పుడు, క్రైస్తవులు పలు విధములుగా ఏలుబడి చేస్తారని మనం నొక్కి చెప్పాం: (1) క్రైస్తవులు క్రీస్తు రాజ్యమైయున్నారు (ప్రకటన 1:6), అది సంఘమే (మత్తయి 16:18, 19). (2) దేవుడు వారి తండ్రియై యున్నందున (1 కొరింథీయులకు 1:3), వారు రాజ కుటుంబంలో భాగమైయున్నారు. (3) క్రీస్తు ప్రస్తుతం ఏలుబడి చేస్తున్నందున (అపొస్తలుల కార్యములు 2:33–36; 1 కొరింథీయులకు 15:25), మరియు క్రైస్తవులు "క్రీస్తులో" ఉన్నందున (2 కొరింథీయులకు 5:17), వారు ఆయన పాలనలో పాలుగలవారైయుంటారు. (4) క్రైస్తవులు రక్షింపబడినందున, మరణము వారిమీద ప్రభుత్వము యికను చేయదు; పైగా వారు "జీవముగలవారై … యేసు క్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు" (రోమా 5:17; 14, 21 వచనాలు కూడ చూడు). భూలోకమందు ఏలుదురు అంటే, ప్రాథమికంగా *విజయము* అనే అర్థమని యోహాను దినాల్లోని క్రైస్తవుల దృష్టిలో మనం నొక్కి పలికాం. క్రీస్తు యొక్క బలం అండగా నిలిచి యుండడంతో, తమ మార్గంలో జీవితం తెచ్చిన ప్రతి ఆటంకంపై ఏలుబడి చేస్తూ, క్రైస్తవులు తమ జీవితాలను, గమ్యాలను తమ వశంలో ఉంచుకున్నారు.[36]

ఇదంతా ఒక సహజమైన ప్రశ్నను అడగడానికి త్రోవ చూపుతుంది: క్రీస్తుతో ఏలే వాగ్దానం సాధారణంగా క్రైస్తవులకందరికి యివ్వబడినట్టయితే, హతసాక్షులైనవారి విషయంలో ఈ వాగ్దానం తిరిగి చెప్పడంలో ఉన్న ఉద్దేశమేమి? మరణంవలన ఆ

వాగ్దానం నిరర్థకం చేయబడలేదని అయితే అది సంపూర్తియగుటకు తేబడిందని ఆది క్రైస్తవులు ఎరుగవలసిన అవసరముంది! మరల, "వెయ్యి సంవత్సరములు" రాజ్యము చేయుట అనే రూపచిత్రాన్ని నొక్కి చెప్పనిమ్ము. హతసాక్షుల ఏలుబడి సంపూర్ణత, వారి విజయము యొక్క మొత్తమైయున్నది.

హతసాక్షుల ఏలుబడిని వ్యక్తపరచిన ఒక విధానం "వారికి విమర్శ చేయుటకు అధికారము ఇయ్యబడెను" (4ఎ వ.). దానియేలు 7:22లో ఈలాటి ప్రయోగం, "పరిశుద్ధుల విషయంలో తీర్పు తీర్చువరకు" – అంటే పరిశుద్ధులకు న్యాయ నిరూపణ జరుగుతుంది. అది యిక్కడ అర్థమైయుండవచ్చు, కాని ప్రకటన 20 సందర్భంలో తమ శత్రువుల మీద విజయము అనే భావన అనుకూలమైయుంటుంది: భూమిమీద, వారి శత్రువులు వారిపై తీర్పరులుగా కూర్చుండి వారు చంపబడేలా శిక్ష విధించారు. ఇప్పుడు, పాత్రలు వెనుకకు త్రిప్పబడ్డాయి, వీరు తీర్పు తీర్చు గద్దెలను ఎక్కారు!

దుష్టులైన మనుష్యులపై క్రైస్తవులు తీర్పు తీర్చ కూర్చుండడమే ఐడియా క్రొత్తదేమీ కాదు. "సింహాసనాల మీద కూర్చుండి ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి మీరు తీర్పు తీర్చుటకై" నియమించినట్టు ప్రభువు తన శిష్యులకు తెలియజేశారు (లూకా 22:30).[37] "పరిశుద్ధులు లోకానికి తీర్పు తీర్చుతారని," "దేవదూతలకు సహితం తీర్పు తీర్చుతారని"[38] పౌలు వ్రాశాడు (1 కొరింథీయులకు 6:2, 3).[39] అర్థం చేసికొనడానికి యివి అంత సులభమైన లేఖన భాగాలు ఏమీ కాదు. వ్యక్తుల యొక్క నిత్య గమ్యాన్ని క్రైస్తవులు వ్యక్తిగతంగా నిర్ణయిస్తారని ఈ లేఖనాలు ఉపదేశించడం లేదని ఎక్కువ మంది అంగీకరిస్తారు; అది దేవుని యొక్క విశేషాధికారమైయుంది.[40] మరోవైపు, పలు విధములైన భావాల్లో క్రైస్తవులు లోకానికి తీర్పు తీర్చుతారు: మనం ప్రభువు యొక్క ప్రమాణపు తీర్పును, వాక్యాన్ని ప్రకటిస్తాం (యోహాను 12:48), అది పాపాన్ని బయటపెట్టుతుంది. మరియు మన జీవితాలవలన, దేవుని ప్రమాణాల ప్రకారం మనిషి జీవించే అవకాశ ముందని కూడా మనం చూపుతాం. ఆలాగు చేయనివారిని ఈ విధంగా కనుపరచతాం.

ఏదియెలాగున్నా, ప్రకటన 20లోని "తీర్పు తీర్చడం" ప్రభువు కొరకు మరణించిన వారు ఏలుతున్నారనే చర్చనీయాంశాన్ని కేవలం పెంచడానికిలా గోచరిస్తుంది: వారు జయశీలురైయున్నారు! సాతాను పడద్రోయబడ్డాడు, వారు పైకి లేవనెత్తబడ్డారు!

**పునరుత్థానానికి రెఫరెన్సు**

జయము అనే భావన 4వ వచనంలోని తరువాత భాగంలో కొనసాగింది: "మరియు వారు బ్రదికినవారై[41] ... రాజ్యము చేసిరి."

"బ్రదికినవారై" అనేదాన్ని ప్రిమిల్లేనియనిస్టులు శరీర పునరుత్థానమని అభివర్ణిస్తారు. శరీర పునరుత్థానం క్రీస్తు తిరిగి వచ్చిన తరువాత జరిగేదే. ఏదియెలాగున్నా, "బ్రదికి యుండడానికిని," "రాజ్య పాలన చేయడానికిని" సంబంధముందని గమనించు. ఈ దృశ్యం యొక్క ఆరంభంలో, దేహములేని ఆత్మలు పరలోకమందు సింహాసనాలపై ఆసీనులై (ఏలుబడి చేస్తున్నారు[42]) ఏదో ఒక దినాన ఆ హతసాక్షులు బ్రదికినవారై క్రీస్తుతో రాజ్యం చేస్తారని ఈ లేఖన భాగం ఉపదేశించడం లేదు, ఈ లేఖన భాగము యొక్క పాయింటూ

ఏమంటే, నమ్మకస్థులైన మృతులు ముందుగానే సజీవులై ఏలుబడి చేస్తున్నారు.

మరల, జీవము యొక్క వాగ్దానం సాధారణంగా క్రైస్తవులకందరికి (యోహాను 5:24 చూడు) – మరియు పాపమునుండి రక్షణ తరచుగా పునరుత్థానంగా (బ్రదికినవారై) చిత్రింపబడింది. "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి" అని పౌలు తెలిపాడు (రోమా 6:4). పైగా అతడు యింకను యిలా వ్రాశాడు, "అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము ... మనలను క్రీస్తుతో కూడ బ్రదికించెను ... క్రీస్తుయేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను" (ఎఫెసీయులకు 2:4-7). అతడు మరల యిట్లన్నాడు, "మీరు క్రీస్తుతో కూడ లేపబడినవారైతే, పైనున్నవాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు" (కొలొస్సయులకు 3:1).

మరోసారి, సహజమైన ప్రశ్న ఏమంటే, "క్రైస్తవులందరు 'లేపబడినవారై' జీవముగల వారైయుంటే, హతసాక్షులే 'బ్రదికినవారై' అని పరిశుద్ధాత్మ ఎందుకు నొక్కి చెప్పుతున్నాడు?" జవాబు ప్రాథమికంగా, ముందటిదానివంటిదే: క్రీస్తునందలి తన "నూతన జీవాన్ని" పరిశుద్ధుడని మరణం అంతరింపజేయలేదని నొక్కి చెప్పడానికి ముఖ్యంగా, అతని మరణం తాను ఎన్నడే ఎరుగని విధంగా "జీవింపజేస్తుంది."

5వ వచనంలో హతసాక్షుల యొక్కయు నమ్మకమైన యితర మృతులయొక్కయు ఈ "coming to life" నే "మొదటి పునరుత్థానమంటారు."[43] గతంలో గుర్తించినట్టుగానే, "మొదటి పునరుత్థానమనేదానికిని" – ఊహించబడిన అక్షరార్థమైన వెయ్యేండ్ల పరిపాలన ఆరంభంలో మంచివారు శరీర పునరుత్థానం పొందుతారనేదానికిని ఏ సంబంధమూ లేదు. అయితే, సందర్భంలో, ఇది క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినప్పుడు ఆరంభమైయున్న ఆత్మ సంబంధమైన పునరుత్థానం, ఒకడు "ప్రభువునందు" నిద్రించినప్పుడు అత్యున్నతమైన స్థాయికి చేరుకుంటుంది (ప్రకటన 14:13). "ప్రభువుతో కూడ'' ఉండడానికి (ఫిలిప్పీయులకు 1:23). ఈ లోకాన్ని విడిచిపోయేదానికి ఫలితంగా కలుగుతుంది, ఈ విధంగా "ప్రభువునొద్ద నివసించడానికి" ఒకడు వెళ్లతాడు (2 కొరింథీయులకు 5:8). ఇది క్రీస్తు వాగ్దానం యొక్క నెరవేర్పైయుంది: "నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును" (మత్తయి 10:39). ప్రకటన 2:10 దీన్ని "జీవ కిరీటము" అని పిలిచింది. మరణమువరకు నమ్మకముగా ఉన్నవారు "జీవము" గలవారైయున్నారు " Life" with a capital " L" నిజంగా జీవమంటే ఏమో వారు చివరికి ఎరిగినవారైయుంటారు!

ప్రభువునందు మృతులైనవారికి భిన్నంగా, "ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుకలేదు" (5ఎ వ.). వచనం 4లో యోహాను ఎవరిని చూచాడో అనేదానిమీద "కడమ మృతులు" అనే మాటకు అర్థం ఆధారపడియుంటుంది.[44] ఈ సందర్భంలో, "క్రూరమృగమునకును, దాని ప్రతిమకును నమస్కారము చేసినవారు,

తమ నొసళ్లయందుగాని చేతులయందుగాని దాని ముద్ర వేయించుకొనినవారు. యేసుని గూర్చిన సాక్ష్యమునైనను దేవుని వాక్యమునైనను అంగీకరించనివారు" (4 వ.).

"వెయ్యి సంవత్సరములు గడచువరకు వీరు *బ్రదుకలేదు*" అని NASB అంటుంది "coming to life" ప్రయోగాన్ని శరీర పునరుత్థానమని అనేకులు వ్యాఖ్యానించారు.[45] ఏదియెలాగున్నా, ఆది భాషలోని లేఖనం "ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుక లేదు" అని అంటుంది.[46] అంటే, "క్రీస్తునందు" మృతులైనవారు అనుభవించిన ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములను వారు అనుభవించలేదు – అని. పరిశుద్ధాత్మ మరోసారి తారతమ్యాన్ని చూపుతున్నాడు: భూమిమీద, వారిని హింసించేవారు జీవిస్తుండగా క్రైస్తవులు చంపబడ్డారు. మరణానంతరం, సజీవులైనవారు క్రైస్తవులు వారు నిజంగా బ్రదికినవారైయుండగా వారి శత్రువులు మృతులు, మృతులు, మృతులు.[47]

ఈ "వెయ్యి సంవత్సరాలు" సాతాను బంధింపబడిన కాలం, క్రైస్తవులైన మృతులు సజీవులై ఏలుబడి చేస్తున్న కాలం – అది యిప్పుడే.[48] "వెయ్యి సంవత్సరాలు" గడచిపోడం అనే ప్రతిపాదన ఈ యుగాంతాన్ని సూచిస్తూ ఉండాలి – అప్పుడు క్రీస్తు వస్తారు, మృతులు లేపబడతారు, ప్రతి ఒక్కరు తీర్పు పొందుతారు. ఈ అధ్యాయం 11నుండి 15 వచనాలవరకు మనం పఠించేటప్పుడు, ఉద్రేకం కలిగించే క్రమాన్ని చర్చిస్తాం.[49]

**ఆనందించే హేతువు**

ఈ గ్రంథం యొక్క అయిదవ ధన్యతతో ఈ భాగాన్ని వచనం 6 ముగిస్తుంది. యిలా ప్రారంభించబడింది: "ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునైయుందురు. ఇట్టివారి మీద రెండవ మరణమునకు అధికారము లేదు ..." "రెండవ మరణము" 20:14లో సూచింపబడింది: "ఈ రెండవ మరణము అగ్ని గుండము" అంటే, నరకము. ప్రభువునందు నమ్మకముగా మృతినొందినవారు నశించిపోవడాన్ని గూర్చి కలత చెందనవసరం లేదు. ఎంత గొప్ప దీవెన!

యోహాను దాన్ని యిలా ముగిస్తున్నాడు, "వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు" (6బి వ.). క్రైస్తవులందరు యాజకులని క్రొత్త నిబంధన ఉపదేశిస్తుంది (1 పేతురు 2:5, 9; ప్రకటన 1:6; 5:10). "హతసాక్షులును నమ్మకమైన యితర మృతులును యాజకులని ప్రకటన 20 ఎందుకు నొక్కి చెప్పిందో, అడుగుతున్నా." మళ్లీ మళ్లీ చెప్పినట్టున్నా, దీన్ని నేను తిరిగి అంటున్నా. మరణము దేవునినుండి మనలను దూరం చేయదు. మనం ఎవరము, ఏమైయున్నాం అనేదాన్ని మరణము కాదనదు, లేదనదు. మరణము అనగానే దీవెనలు అంతరించాయని అర్థం కాదు. గాని, ఆ దీవెనలు ఎక్కువ సొగసైనవిగాను, ఆశ్చర్యకరమైనవిగాను గోచరిస్తాయి! "నీవు యింకను ఏమియు చూడలేదు!" అని నా స్నేహితుడొకడు అనేవాడు.

## ముగింపు

ఇది అంత తేలికైన పాఠం ఏమీ కాదు. కాని ప్రకటన 20:4-6 యొక్క ముఖ్య

సందేశమేమో దానినుండి నీవు దృష్టిని తొలగించుకో కూడదని నా మనవి: నీవు ప్రభువుకు నమ్మకంగా ఉంటే, సాతాను ఓడిపోతాడు నీవు గెలుస్తావ్!

మొదటి శతాబ్దంలో తమ విశ్వాసం నిమిత్తము చనిపోయినవారిమీద మన లేఖన భాగం నొక్కి చెప్పింది. ప్రతి క్రైస్తవునికి యివ్వబడిన వాగ్దానాలను మరణం నిరర్ధకం చేయలేదని లేఖనం నొక్కి చెప్పుతుంది. నమ్మకమైన మృతులు ఆ వాగ్దానాలను యింకను అనుభవిస్తునే యుంటారు. ఇప్పుడు, మనం ముగిస్తుండగా, దాన్ని చుట్టు తిప్పబోతున్నా: ప్రకటన 20లో హతసాక్షులకు వాగ్దానం చేయబడిన దీవెనలు నీకు కూడ చెందుతాయి: నిజ జీవితాన్ని నీవు ఎరుగగలవు; నీవు ప్రభువుకు యాజకుడవైయుండగలవు; నీవు క్రీస్తుతో రాజ్య పాలన చేయగలవు. పైగా, నీవు దీన్ని "వెయ్యి సంవత్సరాలు" చేయగలవు – పూర్ణమైన మొత్తం ఇది ఆశ్చర్యంగా లేదా?

ఈ దీవెనలు నీవి కాగలవుగాని, యివి నీవా? వినయ విధేయతలో నిన్ను నీవు క్రీస్తుకు సమర్పించుకున్నావా? నీ జీవితాన్ని ఆయనకు లోబరచుకొన్నావా? "నీ జీవము ఆయనయందు దాచబడిందా?" (కొలొస్సయులకు 3:3 చూడు.) ఆయన దీవెనలను అంగీకరించడానికి ఒక క్షణం కూడ వేచియుండకు![50]

---

సూచనలు

[1]"సాతానును బంధించుట" అని ఈ పుస్తకంలో కన్పించే "వెయ్యి సంవత్సరములు" అనే నోట్సు చూడు. [2]"Chiliasm" అనే పదాన్ని కూడ నీవు ఎదుర్కొనవచ్చు. "వెయ్యి" అనేదానికి *(chilos)* గ్రీకు పదముంది. "వెయ్యి సంవత్సరాలు" అనేదానిపై, ప్రకటన 20, ప్రత్యేకమైన సిద్ధాంతాన్ని అది సూచిస్తుంది. [3]నిశ్చయము కాని దీర్ఘ కాలాన్ని సూచించడానికి బైబిల్లోని పలుచోట్ల "వెయ్యి సంవత్సరాలు" ఉపయోగింపబడింది (కీర్తన 90:4; ప్రసంగి 6:6; 2 పేతురు 3:8). వీటిలోని ఏ ఒక్కటిలోను "వెయ్యి సంవత్సరాలు" అక్షరార్థమైన ఒక వెయ్యి క్యాలండర్ సంవత్సరాలుగా ఉపయోగింపబడలేదు. [4]ప్రకటన పుస్తకం 1లో కన్పించే "మంచిగా ప్రారంభిస్తే సగం జరిగించినట్టే" అనే పాఠంలో అనేకమైన ప్రిమిల్లేనియనిస్టుల విశ్వాసుల వివరాల కొరకు చూడు. [5]ఈ ఉద్దేశాన్ని అంగీకరించేవారి జాబితాను (ప్రత్యేకించి, "సంఘ పితరులు" అని పిలువబడేవారిని లిస్టులో వేసికొంటారు) వారందరు నవీన వెయ్యేండ్ల పరిపాలనా సిద్ధాంతాన్ని ఉపదేశించేవారైయున్నట్టు – భౌతికమైన మెస్సీయా రాజ్యమని ప్రబలమై యుండిన యూదుల అపార్థములచే ప్రభావితమైన ఆది క్రైస్తవులు ఉన్నట్టు కన్పిస్తుంటుంది. అయినా, నేటి నవీన ప్రిమిల్లేనియలిజం బోధించారనేది నిజం కాదు. ఈ అంశం మీద క్లుప్తమైన సర్వేలు William Barclayలో ఉన్నాయి, *The Revelation of John*, vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 190-91, and in R. C. H. Lenski, *The Interpretation of St. John's Revelation* (Minneapolis, Minn.: Augsburg Publishing House, 1963), 570. [6]"Dispensational" అనే పదం క్రీస్తు మరణానికి ఆయన రెండవ రాకడకు మధ్య కాలం "డిస్‌పెన్‌శేషన్‌లుగా" విభజింపబడ్డాయనే సిద్ధాంతం – ఆయా కాల పరిధులలో వివిధములైన పద్ధతులలో దేవుడు మానవులతో డీల్ చేసినట్టు యిది అంటుంది. ఉదాహరణకు, అపొస్తులుల కార్యములు 2నుండి 7వరకు క్రైస్తవ్యం యొక్క "యూదా యుగమని," అపొస్తలుల కార్యములు 8నుండి ఆ పైన "అన్యజనుల యుగం" (కృపా యుగం) అని J. N. Darby ఉపదేశించాడు. డిస్‌పెన్‌శేషనల్ ప్రిమిల్లేనియలిస్టులు ప్రస్తుతం మనం "సంఘ యుగంలో" ఉన్నామని, వెయ్యేండ్ల పరిపాలన "రాజ్య యుగం" అని అంటారు. దేవుడు పక్షపాతి కాడని ప్రాథమిక భావాన్ని యిది వ్యతిరేకిస్తుంది (అపొస్తలుల కార్యములు 10:34). ఈ "అంత్య దినాల్లో" (అపొస్తలుల కార్యములు 2:17; హెబ్రీయులకు 1:2), దేవుడు ఒక విధానాన్ని ఒకరికి, మరొక విధానాన్ని యింకొకరికి – కలిగియుండరు. [7]"మంచిగా ప్రారంభిస్తే సగం జరిగించినట్టే" అని ప్రకటన పుస్తకం 1లో కన్పించే నోట్సు చూడు. [8]Ibid. [9]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 251. [10]Ray Summers, *Worthy Is the Lamb*

(Nashville: Broadman Press, 1951), 203.

[11]"సింహాసనము" అనే పదం ప్రకటనలో 47 సార్లు కన్పిస్తుంది; సాతానుకును, మృగానికిని సంబంధించిన సింహాసనాలు తప్ప, సింహాసనము లేక సింహాసనములు అనేవి ఎల్లప్పుడు పరలోకంలోనే ఉన్నాయి. [12]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 230-31. [13]యూదా ఇశ్రాయేలు రాజుల కాలక్రమ సమయాన్ని పరిశీలించినప్పుడు, అనేక మంది రాజుల ఏలుబడి ఒకదానిమీద ఒకటి కన్పిస్తుంది. ఉదాహరణకు, ఆహాజు తన తండ్రియైన యోతాముతో రమారమి 12 సంవత్సరాలు, మనష్షే హిజ్కియాతో ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలు ఏలారు. వారు ఎంత కాలం సహ ఏలికలైయున్నారో ఈలాటి ప్రతిపాదనలు చూపుతాయి, కాని వారి తండ్రులు ఎంత కాలం ఏలారో ఆ సంగతి అవి చెప్పవు. ఈలాటి చర్య Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 303. [14]James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 118. [15]Frank Pack (*Revelation,* Part 2, The Living Word Series [Austin, Tex.: R. B. Sweet Co., 1965], 48)లో దేవుని సంకల్పమును, దేవుని ఉద్దేశాన్ని డిస్‌పెన్‌షనలిజం విస్తరించి కట్టుతుందని అంటాడు. అయితే ఈ భాగంలో, ప్రకటన 20తో సంబంధమున్న అసంబద్ధాలతోనే మనం అక్కర కలిగియున్నాం. [16]In English an infinitive is a verb (usually preceded by the word "to") that serves as an adjective, adverb, or noun. [17]శ్రమపడిన తరువాత క్రీస్తు తండ్రితో సింహాసనం మీద ఆసీనులైయున్నట్లు యితర లేఖన భాగాలను కూడ మనం చూడవచ్చు. ఉదాహరణకు, హెబ్రీయులకు 12:2ను చూడు. [18]క్రీస్తు యొక్క ప్రస్తుతపు ఏలుబడి, రాజ్యం ప్రస్తుతం ఉనికిలో ఉన్న సంగతిని బైబిలు బోధిస్తుందని కొందరు ప్రిమిల్లేనియలిస్టులకు తెలుసు. గనుక, "ఒక భావంలో క్రీస్తు నేడు పాలించుతున్నారు" అని వారంటారు. ప్రస్తుత "రాజ్యానికిని" (చిన్న "k") మిల్లేనియల్ "రాజ్యానికిని" ("K" పెద్దది) వ్యత్యాసముందని వారంటారు. ఆలాటివి కేవలం మానవ కల్పితాలే, లేఖనాధారం లేదు. [19]"నీ రాజ్యము వచ్చును గాక" అని మాదిరి ప్రార్థనలో ప్రభువు చెప్పిన మాటలు వల్లించాలని అనేక మంది రచయితలు సూచించారు (మత్తయి 6:10), ఈలాటి భావాలు అపొస్తలుల కార్యాలు 2లో రాజ్యం స్థాపింపబడక ముందు వ్యక్తపరచినవైయుంటాయి. రాజ్యము "సమీపమైయున్నట్టును," ఆ వాగ్దాన నెరవేర్పుకు ఆయన శిష్యులు ప్రార్థించవలసినట్టును ప్రభువు తన శిష్యులకు తెలిపారు. పేతురు తొలి సువార్త ప్రసంగం చేసినప్పుడు పెంతెకొస్తు దినాన ఆ వాగ్దానం నెరవేర్చబడింది. [20]"Receive" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం వర్తమాన కాలంలో ఉంది, "receiving" అని కూడా తర్జుమా చేయవచ్చు (KJV చూడు). A present participle indicates action simultaneous with the action of the main verb (ఈ సందర్భంలో, "let us show" అనే ప్రయోగంతో క్రియావాచకం తర్జుమా చేయబడింది). మనం రాజ్యం పొందాం గనుక మనం కృతజ్ఞత చూపాలి.

[21]ఉనికిలో ఉన్న రాజ్యాన్ని గూర్చి మనం మాట్లాడినప్పుడు, మనం సంఘాన్ని గూర్చి మాట్లాడుతున్నాం. మత్తయి 16:18, 19లో "సంఘము," "రాజ్యము" అనేవి పర్యాయ పదాలుగా ఉపయోగించబడ్డాయి. ప్రభువు ఏలుబడి చేసే ప్రాంతాన్ని సూచించేది "రాజ్యం." భూసంబంధమైన ప్రత్యక్షతలో ఆ ప్రాంతం సంఘం; దానికి పరలోక సంబంధమైన ప్రత్యక్షత పరలోకమే. భవిష్యత్తులోని రాజ్యమని ఈ రూపంలో పొందుతాం – మనం కడకు పరలోకానికి వెళ్లతాం. అయితే తన సంఘ/రాజ్యముపైన క్రీస్తు నేడు ఏలుబడి చేస్తున్నట్టు క్రొత్త నిబంధన తేటపరుస్తుంది. [22]రెండింటికంటె ఎక్కువ శరీర పునరుత్థాలుంటాయని ప్రిమిల్లేనియలిస్టులు అంటారు: (1) "Rapture" సమయంలో విశ్వాసుల పునరుత్థానం; (2) ఏండేండ్ల అంతంలో "Rapture/Tribulation" విశ్వాసులుగా మారినవారి పునరుత్థానం (కొన్నిసార్లు దీనిని "పరిగె వేరుకొను" పునరుత్థానమంటారు); (3) వెయ్యేండ్ల పునరుత్థానంతరం, వెయ్యి సంవత్సరాల కాలంలో, మార్పు పొందినవారి పునరుత్థానం; (4) సాతాను అగ్ని గుండములో పడవేయబడిన తరువాత దుష్టుల పునరుత్థానం. కొందరు దీన్ని జాబితాలో కలుపుతారు. కొందరైతే ఏడు పునరుత్థానాలుంటాయని చెప్పుతారు. [23]లేఖన భాగాల్లో ఎక్కువ భాగం సాధారణ పునరుత్థానం గూర్చి చెప్పుతాయి, దానియేలు 12:2 ఉదాహరణకు చూడు. "మృతుల పునరుత్థానమును" గురించి మాట్లాడే లేఖన భాగాలను చూడు: మత్తయి 22:31; అపొస్తలుల కార్యములు 24:21; హెబ్రీయులకు 6:2. అనేక పునరుత్థానాలు అనేక తీర్పులతో సరిపోతుంది. పలువిధముల తీర్పులకు సంబంధించిన చర్చ కొరకు, ఈ పుస్తకంలో కన్పించే "తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు వాస్తవాలు" అనే పాఠంలో చూడు. [24]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 95. [25]Daniel Russell, *Preaching the Apocalypse* (New York: The Abingdon Press, 1935), 227. [26]భౌతికమైన

సింహాసనం మీద భౌతికమైన రాజుగా, వారిపట్ల భౌతికమైన మేలుకొరకు ఏలుబడి చేసే రాజు కొరకు యూదులు ఆశతో కనిపెట్టారు. క్రీస్తు ప్రభువు “కేవలం” ఆత్మ సంబంధమైన రాజైయున్నందున, వారాయనను నిరాకరించి, సిలువ వేయించారు. [27]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 469. [28]యోహాను పరవాసిగా చేయబడడానికి కొన్ని కారణాలు యివ్వబడ్డాయి (1:9) బలిపీఠము క్రిందనున్న ఆత్మలు హతసాక్షులవ్వడానికి అవే కారణాలు (6:9). ప్రకటన, పుస్తకం 1లో, “మనుష్య కుమారుని పోలిన ఒకడు” అనే పాఠంలో 1:9 మీద నోట్సు చూడు. [29]భూ మృగం (అబద్ధ ప్రవక్త) యొక్క ఉద్దేశం మొదటి మృగాన్ని, దాని ప్రతిమను నమస్కరించేలా చేసి, చేతులయందుగాని, నొసళ్లయందుగాని ముద్ర వేయించడం (13:15–17). ఆలాగు అబద్ధ ప్రవక్త ద్వారా ప్రభావితం చేయబడినవారు “విశ్రాంతిలేని వారుగా” చేయబడగా (14:11), దాన్ని ఎదిరించినవారు క్రీస్తుతో ఏలుతున్నారు (20:4). ఉపయోగింపబడిన పదముల ప్రాముఖ్యత కొరకు, “మహా మోసగాడు” అని ప్రకటన, పుస్తకం 4లో కన్పించే 13:16–18 మీద కామెంట్స్ చూడు. [30]“కొన్నిసార్లు ‘సోల్స్’ (souls) అనే పదం ‘ప్రజలు’ అనే మాట వాస్తవమే, ఉదాహరణకు, ఆదికాండము 46:27. ఆ సందర్భంలో ‘సోల్స్’ అనే పదానికి ‘ప్రజలు’ అని చెప్పవచ్చు. ఇక్కడ ప్రకటన 20లో, నీవు అలా చేయలేవు!” అని Hendriksen రాశాడు (230).

[31]6వ అధ్యాయంలోను, 20లోను అదే గుంపు ప్రజలను మనం చూడవచ్చు. “ఎందాక?” అనే ప్రశ్నకు 20వ అధ్యాయం జవాబు. [32]ఆది భాషలో, రెండవ భాగము “and such” (లేక “and those”) మరియు వారు అని ఉంటుంది. రెండు గుంపుల భావాలు ఉన్నట్టు గ్రీకు పండితులు అంటారు. [33]యాకోబు హతసాక్షిగా మృతినొందగా (అపొస్తలుల కార్యములు 12:1, 2), అతని సహోదరుడైన యోహాను పత్మాసు ద్వీపమున పరవాసిగా చేయబడ్డాడు (ప్రకటన 1:9). అయినప్పటికిని, వారిద్దరును ప్రభువైన యేసు పొందిన (శ్రమల) బాప్తిస్మాన్ని పొందినవారే (మార్కు 10:38, 39). ప్రభువుకు సంబంధించినంతమట్టుకు, ఏ ఒక్క త్యాగము కూడ మరియొక దానికంటె అధికుడు కాడు. [34]Barclay, 192. [35]Ibid. Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.) 262. ఆలోచననుండి Barclay సంగ్రహం చేశాడు. [36]“యోగ్యమైన గొఱ్ఱెపిల్ల” ప్రకటన, 2లోని పాఠం చూడు. [37]ఇది అపొస్తలులకు అనుగ్రహింపబడిన వాగ్దానం; వారు తమ ఉపదేశమువలనను, రచనల ద్వారాను “తీర్పు చేస్తారనేది” వాస్తవం కావచ్చు. [38]వీరు 2 పేతురు 2:4లో పలుకబడిన పాపము చేసిన దూతలు కావచ్చు. [39]క్రీస్తు ఏలుబడిలో మనం పాలుపుచ్చుకొన్నంతగా, ఆయన తీర్పులోను మనం పాలుపొందుతాం – ఇది వ్యక్తిగతంగా చేస్తామని కాదు; మనం ఆయన ద్వారా దీన్ని చేస్తాం. [40]ఈ క్రింద వచ్చే తీర్పు దృశ్యంలో, ఒక్కడే న్యాయాధిపతి ఉన్నారు (20:11) సమస్త మానవాళి గతిని తీర్మానించే ఆయన.

[41]అసలు ఆది భాషలో అక్షరార్థంగా, “వారు జీవించారు” (KJV, ASV చూడు). [42]బైబిలు భాషలో సింహాసనముల మీద “కూర్చుండడం” అంటే ఏలుబడి చేయడం అనే అర్థం (మత్తయి 22:44; 25:31). [43]“ఇది మొదటి పునరుత్థానము” అనే వాక్యం ఒకటికంటె ఎక్కువ అర్థమిచ్చేదై యుంది. ఎందుకంటె “ఇది” అనేది ఏమో లేఖనంలో తేటగా లేదు. (దాని వెనువెంట వచ్చే వాక్యాన్ని అది సూచించకపోవచ్చు.) నాల్గవ వచనంలోని పద ప్రయోగానికి అది వర్తించేలా నేను తీసికొంటా: “వారు బ్రతికినవారై … రాజ్యము చేసిరి.” ఇది క్రీస్తు పునరుత్థానాన్ని సూచిస్తుందని కొందరు తలంచుతారు (“ప్రథమ ఫలములు” 1 కొరింథీయులకు 15:20), మన పునరుత్థానానికి అది ముంగుర్తుగా ఉంది. క్రైస్తవ (cause) పని యొక్క విజయంతో సంబంధం కలిగియున్నట్టు “మొదటి పునరుత్థానాన్ని” ప్రకటన రోమా సామ్రాజ్యంపై ప్రత్యేకించి క్రైస్తవ విజయాన్ని ప్రెటరిస్టువారి దృష్టియై ఉంది. (కాన్స్టాంటైన్ యొక్క శాసనానికి దీన్ని సూచిస్తారు. అది క్రైస్తవ్యాన్ని “చట్టబద్ధమైన” మతంగా చేసింది.) ఇద్దరు సాక్షుల “పునరుత్థానానికి” దీన్ని సమాంతరంగా లాగి, వారి (cause) పని మృతిపొందలేదని వారంటారు. [44]ఉదాహరణకు, వచనం 4లో యోహాను కేవలం హతసాక్షులనే చూచినట్టయితే, “మిగిలిన మృతులు” “ప్రకృతి సిద్ధమైన” విధానాలలో చనిపోయిన క్రైస్తవులను అది సూచించియుండవచ్చు. “జీవిస్తున్నవారు” (ఏలుబడి చేసేవారితోను, తీర్పు తీర్చువారితోను కలిసి) హతసాక్షులకంటె ప్రత్యేకమైన దీవెనలు పొందుతారు. పాఠంలో నొక్కి చెప్పినట్టు “జీవము” అనేది నమ్మకమైనవారి కందరికి వాగ్దానం చేయబడింది. “కడమ మృతులు” అనేవారు క్రీస్తునకు వెలుపటివారు అని మనం అర్థం చేసికొనడం ఉత్తమం. [45]“Again” అనే పదాన్ని కొన్ని తర్జుమాలు చేర్చుతాయి. అది యింకా తికమక చేస్తుంది. “Again” అనే మాట గ్రీకు మూలంలో లేదు. KJVలో ఖచ్చితంగా “lived not” అని 5వ వచనంలో ఉంది. అనవసరంగా మనుష్యులు "again" అనేదాన్ని చేర్చారు. [46]పాఠంలో 39వ ఫుట్నోట్ చూడు. [47]“వెయ్యి సంవత్సరాలు గతించినమీదట” “కడమ మృతులు” బ్రదుకుతారని 5వ వచనం గుప్తం చేస్తుంది. క్రీస్తు వచ్చినప్పుడు దుష్టులు మృతులలోనుండి లేపబడతారు. తీర్పుకై దేవుని యెదుట నిలిచి, “రెండవ మరణానికి” పంపబడతారు (20:14).

వారు "బ్రదుకు కాలం" – అది అలా పిలువబడితే – అది బహు కొంచెము. [48]తరువాత పాఠంలో దీన్ని గూర్చి యింకా ఎక్కువ చెప్తాను. [49]"తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు వాస్తవాలు" అని ఈ పుస్తకంలో కన్పించేదాన్ని చూడు. [50]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, నీ శ్రోతలు ఎలా క్రైస్తవులు కావాలో తెలుపు (మత్తయి 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:37, 38). తప్పిపోయిన దేవుని పిల్లలు ఎలా దేవుని యొద్దకు తిరిగి రావాలో చెప్పు (అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16).

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 20:1–3కిని, 20:4–6కును గల తారతమ్యం ఏమి? 1నుండి 6 వచనాలవరకు గల ప్రాథమిక పాఠమేమి?
2. "మిల్లేనియమ్" అనే మాటకు అర్థమేమి? "పోస్టుమిల్లేనియలిజం" మరియు "ఎమిల్లేనియలిజం" అనే మాటల భావమేమి? ఈ మాటల భావాన్ని పోల్చియు, తారతమ్యం చూపు.
3. "మంచిగా ప్రారంభిస్తే సగం జరిగించినట్టే" అనేదానితో ఎక్కువమంది ప్రిమిల్లేనియలిస్టుల ప్రాథమిక ఉద్దేశాన్ని రివ్యూ చేయి, "ప్రకటన, పుస్తకం 1లో" ఈ సిద్ధాంతానికి సంబంధించిన సాధారణమైన బలహీనత ఏమి?
4. ప్రకటన 20కి సంబంధించి ప్రిమిల్లేనియలిజంకు ఉన్న మూడు ప్రత్యేకమైన బలహీనతలను ఈ పాఠం ఉపదేశిస్తుంది. వాటిలో మొదటిది ఏమి?
5. ఇవ్వబడిన రెండవ బలహీనత ఏమి? ప్రకటన 20లో కన్పించని కొన్ని ప్రిమిల్లేనియలిజం యొక్క కీలక సిద్ధాంతములేవి?
6. ఈ పాఠమందు యివ్వబడిన ప్రిమిల్లేనియలిజం యొక్క మూడవ బలహీనత ఏమి? అలంకార భాషమీద ఆధారం చేసికొన్న సిద్ధాంతాలు లేఖనములోని స్పష్టమైన ఉపదేశాన్ని వ్యతిరేకించినట్టయితే, మనం దేన్ని అంగీకరించాలి?
7. క్రీస్తు నేడు ఏలుబడి చేస్తున్నట్టు క్రొత్త నిబంధన ఉపదేశిస్తుందా?
8. క్రీస్తు రాజ్యము నేడు ఉనికిలో ఉన్నట్టు క్రొత్త నిబంధన ఉపదేశిస్తుందా?
9. పలు విధముల శరీర పునరుత్థానములున్నట్టు క్రొత్త నిబంధన ఉపదేశిస్తుందా?
10. హతసాక్షులును (తక్కిన నమ్మకస్థులైన మృతులు) బ్రదికినవారై, పరిపాలించుతూ, తీర్పు తీర్చుతు, యాజకులుగా పని చేస్తుంటారని ప్రకటన 20:4–6 బోధిస్తుంది. ఈ వాగ్దానాలు కేవలం హతసాక్షులకు మాత్రమే సొంతమా? హతసాక్షులకు ఈ దీవెనలు ఎందుకు నొక్కి చెప్పబడ్డాయి?
11. "మొదటి పునరుత్థానము" అనే ప్రయోగం యొక్క ప్రాముఖ్యతను, భావమును చర్చించుము.
12. లోకము కలిగియుండని ఏ ప్రత్యేకమైన భావంతో క్రైస్తవులు జీవము కలిగియున్నారు? ఏ సాధారణమైన అర్థంలో క్రైస్తవులు ఏలుబడి చేస్తారు? ఏ ప్రత్యేకమైన అర్థంతో క్రైస్తవులు లోకానికి తీర్పు తీర్చుతారు?
13. 20:4–6 ఏ విధంగా నీ హృదయానికి ఆదరణ తేవలసియుంటుంది?